ప్రజాశక్తి

Vol. 2, no. 95

(Apr. 10, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 95

(Apr. 10, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 | 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] | బెజవాడ 10—4—47 గురువారం | [సంచిక 95

బెంగాల్‌లో మరల కరువా?

సోనేపూర్‌లో తిండిలేక ఒకరు మరణించారు

కలకత్తా, ఏప్రిల్ 7

నౌఖలీజిల్లా సోనేపూర్‌లో ఒకరు తిండిలేక మరణించారనే వార్తను బెంగాల్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి బాత్రా యూనియన్ కాంగ్రెసు కమిటీ టెలిగ్రాం ద్వారా తెలిపింది. బాత్రా యూనియన్‌లో ఆహార పదార్థాలు దొరకడంలేదనీ, పరిస్థితులు తీవ్రం అవుతున్నాయనీ ఈ తంతితెలుపుతూంది.

గ్రీకు గెరిల్లాలపై పెద్ద ఎత్తున దాడి

ఏథెన్సు, ఏప్రిల్ 9

ఈవేళ ఉదయం గ్రీసు ఫాసిస్టు ప్రభుత్వం గెరిల్లా సేనలపై విమాన, నౌకా బలాంతోసహా పెద్ద ఎత్తున దండయాత్ర ప్రారంభించింది. 'ఇదంతా దేశాన్ని ఉద్ధరించడంకోసమే' అని ప్రభుత్వాధికారులొక ప్రకటన చేశారు.

స్వతంత్ర భారతదేశం వలసప్రజల కాశాజ్యోతి కాగలదు

వీట్-నామ్ ప్రతినిధుల వీడ్కోలు సందేశం

ఢిల్లీ, ఏప్రిల్ 8

ఆశియా మహాసభకు వచ్చిన వీట్‌నామ్ ప్రతినిధులు రంగూన్ వెళ్ళారు. అక్కడ అంగ్‌సాన్‌ను ఇతర బర్మా నాయకులను కలిసికొంటారు. వారిక్కడ ఉండగా, గాంధీజీన్నీ నెహ్రూగార్లను కలుసుకొన్నారు. వెళుతూ వెళుతూ భారతదేశానికి ఈ క్రింది సందేశమిచ్చారు.

"మేము భారత నాయకులతోను, ప్రజలతోను, ఇతర ఆశియా ప్రతినిధులతోను ప్రత్యక్ష సంబంధమేర్పరచుకోవాలనే ఉద్దేశ్యంతో వచ్చాము. మంచి భవిష్యత్తుకై సన్నిహితంగాకలిసిపోరాడటానికి- ముఖ్యంగా సామ్రాజ్యవాద పెత్తనంనుండి విముక్తి పొందడానికి-పీడిత ప్రజలతో సన్నిహిత సంబంధ మేర్పరచుకోడానికి మేం వచ్చాం. వీట్-నామ్ విషయం ఆసియాముందు, ప్రపంచంముందుపెట్టి, ఫ్రెంచి సామ్రాజ్యవాదుల పశుబలాన్ని బట్టబయలుజేయ వచ్చాం. సమీపంలోను, దూరానవున్న స్నేహితవర్గాలతో సంబంధం పెట్టుకొని, ఫ్రెంచి దిగ్బంధాన్ని ఛేదించవలసిన ప్రయత్నించడానికి వచ్చాం. తమ కీలుబొమ్మల ద్వారా, ఆశియాను మోసగించదలచిన ఫ్రెంచి చర్యలను బహిర్గతం చేయడానికి వచ్చాం.

"మా స్వాతంత్ర ఆశయానికి ఎక్కువ సానుభూతి ప్రదర్శించబడింది. రోజురోజూ ఈ సానుభూతి హెచ్చుతోంది. అందుచే ఈ సమావేశంలో మావని కొంత సుళువైంది.

"ఆశియా మహాసభ ముఖ్యంగా వైజ్ఞాన సంస్కృతులకు సంబంధించినదని మాకు తెలుసు. అయినా పోరాటం అనేమాటదన్న మాకు మరో గత్యంతరంలేదు. ఎందుచేతనంటే ఫ్రెంచి సామ్రాజ్యవాదులు మా నాగరికతను, ప్రేమను ధ్వంసం చేస్తున్నారు. మా స్త్రీల మానాన్ని భంగ పరుస్తున్నారు. మా పిల్లలను హత్య చేస్తున్నారు. అందుచే మా ఉనికిని రక్షించుకునేందుకే, మా నాగరికత సంస్కృతులను రక్షిందుకునేందుకే, ఇతర ప్రపంచంతోటి సంబంధాలను నిలబెట్టుకొనేందుకే మేం పోరాడుతున్నాం.

"తిరిగి ఒకసారి భారతదేశమిత్రులకు అభివందనాలు తెల్పుతున్నాం. వీట్‌నామ్ స్వాతంత్ర్యంపట్లచూపినఆదరానికి కృతజ్ఞులం. సంపూర్ణస్వాతంత్ర్యానికై పోరాడే భారతదేశానికి మా అండకూడా ఉంటుంది. ఎందుచేతనంటే, స్వతంత్ర బలిష్ఠ భారతదేశం ఆశియాలోని తనతోటి చిన్నదేశాలకు సహాయపడుతుంది. ఇంతేగాక, ప్రపంచం లోనివలసదేశాలన్నిటికీ ఆశాజ్యోతిగావెలుగుతుంది.

"మనం క్లిష్టదశలో నడుస్తున్నాము. అనేక ముఖ్య నిర్ణయాలు తీసుకొన్నాం. ఇంకా తీసుకోబోతున్నాం. మన దేశం త్వరలోనే స్వాతంత్ర్యం పొందుతుంది. మన పతాకం అనేక ముఖ్య భవనాలపై మెరుగుతుంది. మీరు కొంత కష్టదశను ఎదుర్కోవలసి రావచ్చు. కాని ఆ తర్వాత మీ జీవితాన్ని స్వతంత్ర భారతదేశంలో గడిపివేయవచ్చు."

ఇలాంటి సభలద్వారా ఒకానొక దేశం తనను ఆత్మపరీక్ష చేసుకోడమేగాక, తనను గురించి ఇతరులఅభిప్రాయమేమిటో తెలుసుకోడానికి అవకాశం ఏర్పడిందని, నెహ్రూ అన్నాడు. మున్ముందు లోపాలను సవరించుకొంటామని అన్నాడు. "ఆయాదేశాలు ముఖ్యనిర్ణయాలు చేశాయి గనుక అవి ముందుకు పురోగమించుతాయి. అవి తమ ఆశయంసాధించకుండా వాటిని ప్రపంచంలో ఏవీ ఆపజాలవు" అని నెహ్రూ ముగించాడు.

కలకత్తాలో సోవియటు ప్రతినిధులరాక

కలకత్తా ఏప్రిల్ 8

ఆశియా మహాసభకు వచ్చిన సోవియటు ప్రతినిధులు ఎనిమిదిమందికి నేడు కలకత్తా యూనివర్సిటీలో స్వాగతమిచ్చారు. వైస్ చాన్సలర్ బెనర్జీగారు "ఇండియా అన్ని దేశాలతోను స్నేహంగా వుంటుంది. ఎవరితోనూ విరోధం పెట్టుకోరాదు" అని భారతదేశ విదేశాంగ విధానంగురించి ముచ్చటించారు.

సోవియటు ప్రతినిధులనాయకుడూ, లార్డియా యూనివర్సిటీలో గణితశాస్త్రవేత్త, రామాయణాన్ని రష్యాభాషలో అనువదించిన వాడూ అయిన వి. బరన్నికోవ్ స్వాగతానికి ఇలా ప్రత్యుత్తరం చెబుతూ ఇండియా ప్రజలకు సోవియటు రిపబ్లిక్‌లు గొప్ప స్నేహితులు— అని అన్నాడు. ఆధునిక నాగరికతకు మూలము విజ్ఞానం (సైన్సు) గనుక దానిని అభ్యసించాలని భారతీయులను హెచ్చరించాడు. ప్రపంచ పునర్నిర్మాణానికి ప్రజాతంత్రం మూలం గనుక ప్రజాతంత్ర సూత్రాలను అర్థం చేసుకోవలసిందని అన్నాడు.

తర్వాత సోవియటు ప్రతినిధులు బెంగాల్ ప్రధానితో ఆర్థిక రాజకీయ విషయాలపై మూడుగంటలసేపు చర్చించారు.

బర్మాకు ప్రపంచ యువజన ప్రతినిధులరాక

రంగూన్, ఏప్రిల్ 8

అఖిలబర్మా యువజనసమితి ఆహ్వానం అనుసరించి అంతర్జాతీయ యువజనసంఘ ప్రతినిధులు నేడు బర్మావచ్చారు. ఒక వారంరోజులు ఇక్కడ ఉంటారు.

లోకల్ బోర్డు ఎన్నికలు మే, జూన్‌లలో జరుగుతాయి

మద్రాస్, ఏప్రిల్ 8

మునిసిపల్ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు మే, జూన్ నెలలో జరపాలని మద్రాసు ప్రభుత్వం ప్రకటన చేసింది.

ఆశియా మహాసభ చరిత్రాత్మక ఘటన

వలంటీర్ల సభలో నెహ్రూ

ఢిల్లీ, ఏప్రిల్ 8

ఆశియా జాతుల మహాసభలో వలంటీర్లుగా పనిచేసిన యువతీ యువకులను అభినందించుతూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"ఆశియా జాతుల మహాసభ మీకూ, నాకేగాక ఇండియాకు యావదాశియాకు కూడ చరిత్రాత్మకమైన ఘటన. ఇంకా ఇలాంటి ...

అల్పసంఖ్యాకులు ధైర్యంగా నిలబడాలి

ప్రార్థనా సభలో గాంధీజీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

గాంధీజీ నేడు ప్రార్థనానంతరం సభలో మాట్లాడుతూ నౌఖలీ పరిస్థితులను గురించి చెప్పి, బెంగాల్ ముస్లిములు, అక్కడి హిందువులకు రక్షణ ఇస్తామని హామీ ఇచ్చేవరకూ తాను పంపిన శాంతి సేవకులు అక్కడనుంచి రాబోరని చెప్పారు. ఒకవేళ శాంతి రక్షణ ప్రయత్నాలలో వారక్కడే మరణించినా విచారించపనిలేదనీ, వారి మరణము హిందూ - ముస్లిం మతాలను దౌర్జన్యాలనుండి కాపాడగలదనీ చెప్పారు. తర్వాత కొన్ని ప్రశ్నలకు ఈ విధంగా సమాధానం ఇచ్చారు—"ఏ దేశంలోనైనా నివసించడానికి భయపడుతూన్న అల్పసంఖ్యాకుల గతియేమిటని ఒక మిత్రుని ప్రశ్న. భారతదేశములో ఏ ప్రదేశంలో నైనా సరే వారు క్షేమంగా వుండవచ్చునంటాను. వారిని నేను కోరేది ఒక్కటే. ఎక్కడికివెళ్ళినా ప్రాధేయపడకండి. ధైర్యంగా అక్కడి ప్రజలలో ఒకరుగా మెలగండి.

"ప్రార్థనా సమయంలో పోలీసు బందోబస్తు ఎందుకని ఒకరు ప్రశ్నిస్తున్నారు. అది నాకూ సిగ్గుగానే వుంది. కాని చట్టాన్ని ధిక్కరించలేను. మీ అందరికీ పోలీసులు వుండడం అయిష్టంగావుంటే, వెళ్ళి పోలీసు శాఖామంత్రి పటేల్‌తో చెప్పండి."

చిట్టచివర తమకు వ్రాస్తూన్న జాబులన్నీ వచ్చీరాని ఇంగ్లీషులో వ్రాస్తున్నారనీ, మాతృభాషను గౌరవించడం ప్రేమించడం ప్రజలు నేర్చుకోవాలనీ గాంధీజీ వ్యాఖ్యానించారు.

నౌఖలీ పరిస్థితులు ప్రశాంతంగానేడున్నాయి

సుహ్రావర్దీ ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 8

నౌఖలీలో పరిస్థితులు తనకు తెలిసినంతవరకు ప్రశాంతంగానే ఉన్నాయని - బెంగాల్ ప్రధాని సుహ్రావర్దీ ప్రకటించారు. ధృవపడని వార్తలు పత్రికలలో పడినాయనీ, అందుచేత హానికరమైన వాతావరణం సృష్టించాయనీ అన్నాడు. సతీష్‌దాస్‌గుప్తాగాని, గాంధీజీగాని, మరెవరైనాగాని దురంతాలు జరుగుతున్నట్లు తనకువార్తపంపితే తాను స్వయంగా ఆ పరిస్థితులను పరిశీలించుతున్నానని సుహ్రావర్దీ అన్నాడు. అందుచేత నిరాధారవార్తలు ప్రకటనలిచ్చి మతవిద్వేషానికి దారితీయవద్దని పత్రికలకు బెంగాల్ ప్రధాని అన్నాడు. ఒకవేళ వ్యక్తిగతమైన ఘటనలేవైనా జరిగితే వ్యక్తిగతంగానే వాటిని ఆలోచించాలి. జిల్లా ఉద్యోగులకు రిపోర్టు పంపమని వ్రాశాను. అది చూచాక అవసరమైతే గాంధీజీకి జాబు వ్రాస్తాను—అని సుహ్రావర్దీ అన్నాడు.

పాకిస్తాన్ వినా మరో రాజీ లేదు

లండన్‌లో సత్తార్ సేట్ ప్రసంగం

లండన్, ఏప్రియల్ 8

"పాకిస్తానును మినహాయించి మరెట్టి రాజీకి 10 కోట్ల ముస్లిములు సహించరు" అంటూ జిన్నా కుడిభుజం అని తలచబడుతున్న హాజీ సత్తార్ సేట్ ఇక్కడ పత్రికా విలేఖరులతో అన్నాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"కొన్నేండ్ల క్రితమే బ్రిటీషువారితో జిన్నా ఇలాఅన్నాడు, 'మీరు వెళ్ళేటట్లుంటే ఇపుడే వెంటనే వెళ్ళండి.' ఇపుడు బ్రిటిషువాళ్ళు వెళుతున్నారు గనుక, ముస్లిములు తమ శక్తివుంచి విరిచేజాతివారికి మేము బానిసలుగా ఉండదలచుకోలేదు. ఈనాటి ప్రశ్న ఎవరిది పెత్తనం అని."

పాకిస్తాన్‌తో విడిబడినవలన ఇండియా బలహీనపడదని మరోప్రశ్నకు జవాబుగా చెప్పాడు. పాకిస్తాన్ లభించాక హిందూ ప్రాంతంపై పరాయివాళ్ళు దాడిచేస్తే ఎలాగు అని మరొకప్రశ్న అడుగగా సేట్ ఇలా జవాబుచెప్పాడు.

"దురాక్రమణను మేము ప్రతిఘటించగలము. ఒకసారి హిందూప్రాంతంపై దాడి జరిగితే, తర్వాత మీపైకూడ దాడిజరుగుతుంది.

బందరు రేవుపై నైజాం సంస్థానం కన్ను

సంస్థానోద్యోగి ప్రకటన

హైదరాబాద్, ఏప్రియల్ 8

నైజాం సంస్థానపు సుంకాలశాఖప్రధానోద్యోగి చిదా మచిలీపట్నం రేవుద్వారా నిజాం సంస్థానానికి సముద్రంలోకి దారినివ్వాలని చెప్పారు. మచిలీపట్నం రేవు నుపయోగించుకొనేహక్కు నిజాంవారికి వంశపారంపర్యపు హక్కుగ కొన్ని ప్రదేశాలలో బ్రిటిష్ భారత భాగాలు సంస్థానాలలోకి చొచ్చుకు వచ్చినందువలన ఈ ఇబ్బంది వచ్చిందనీ, వాటిని సంస్థానంలో పూర్తిగా కలపడమో లేక సుంకాలకు సంబంధించినంతవరకు సంస్థాన భాగాలుగా అంగీకరించడమో చెయ్యాలన్నాడు.

అడ్డం వచ్చినవారిని అణచివెయ్యండి

నైజాం నిరంకుశోద్యోగులకు సర్ మీర్జా ఉపదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 8

హైదరాబాదు దివాన్ సర్ మీర్జా నుబేదార్లను, తాలూకాదారులను (డివిజనల్, డిస్ట్రిక్టు ఆఫీసర్లు) సంస్థానాన్ని ఎదుర్కొంటున్న ఆహారసమస్యనుగూర్చి చర్చించేందుకై సమావేశపరచి ఆహార సేకరణవిషయమై కఠోరచర్యలు తీసుకోవాలని ఆదేశించాడు. రాజకీయపార్టీలేవన్నా కలిసివచ్చాయానరేవరి అడ్డంవస్తే రానెయ్యమన్నాడు. క్రౌర్యానికి పేరుపడ్డ సంస్థానోద్యోగులలో పొరపాటున ఎక్కడన్నా దయాదాక్షిణ్యాలు మిగిలివున్నట్టి వుంటాడేమోనని రాబోయి, 'ఇబ్బార్' చెప్పారు.

నూతన నిర్బంధచట్టం

హైదరాబాదు శాసనసభా సభ్యుడొకరు వేసిన ప్రశ్నకు సమాధానంగా కొత్తనిర్బంధ చట్టం తయారయేవరకు హైదరాబాద్ రక్షణ చట్టమే అమలులోవుంటుదనీ యుద్ధం లేకపోయినా ఆహారపరిస్థితియొక్క తీవ్రత నిర్బంధచట్టాన్ని అవసరం చేస్తూందనీ నైజాం ప్రభుత్వం సమాధానం యిచ్చింది.

బెంగాల్ విభజనను గురించి రాష్ట్రపతితో సమాలోచన

ఢిల్లీ, ఏప్రిల్ 8

స్థానిక స్వయంపరిపాలన మహాసభకు బెంగాల్ ప్రతినిధులుగా వచ్చిన యస్. కె. ముఖర్జీ, ఘోష్‌గారలు ఆచార్య కృపలానీతో బెంగాల్ విభజన సమస్యను గురించి చర్చించారు.

ప్రజామండలులను కాంగ్రెసుతో కలపండి

కాంగ్రెసు నిబంధనల మార్పుపై మైసూర్ స్టేట్ కాంగ్రెసు

బెంగుళూరు, ఏప్రిల్ 7

మైసూరు స్టేట్‌కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు ఇక్కడ సమావేశమై కాంగ్రెసు నిబంధనల మార్పులను సూచిస్తూ ఉపసంఘం ఇచ్చిన సలహాలను కాంగ్రెసు అంగీకరించరాదని తీర్మానించాడు. సంస్థానాలకు సంబంధించినంతవరకు వారు ఇచ్చిన సూచనల వలన కాంగ్రెసుకూ, ప్రజామండలులకూ సంబంధాలు తెగిపోగలవనీ, ప్రజామండలులను కాంగ్రెసులో భాగాలుగా చేర్చుకోవలసిందనీ తీర్మానం కోరుతూంది.

బెంగుళూరులో వచ్చిన మతకలహాలను గురించి ఒక తీర్మానించేసి, ఆ కలహాలకు కారణం సంస్థానం వెలుపలి రాజకీయ పరిస్థితులేననీ, శాంతి నెలకొల్పడంలో ప్రతివాడూ బాధ్యతగా పనిచేయగలగాలనీ బాధ్యతాయుత ప్రభుత్వం అవసరంతే చెప్పారు.

ఢెంకనాల్‌లో ప్రజా భక్షణ చట్టం

కటక్, ఏప్రియల్ 7

కాంగ్రెస్‌వాలంటీర్లను ఇన్ని రాష్ట్రాలలో వలెనే. అవిహితంగా ఢెంకానెల్ సంస్థాన ప్రభుత్వం ప్రజాభక్షణచట్టం చేసింది.

'ఆపరేషన్ అసైలం' చూపించకూడదట

అసెంబ్లీలో రక్షణశాఖ కార్యదర్శి సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

సర్ ఫిలిప్ మాసన్ ప్రశ్నకు సమాధానమిస్తూ దేశరక్షణశాఖ కార్యదర్శి ద్వారా అసెంబ్లీ సభ్యులకు 'ఆపరేషన్-అసైలం' పత్రాన్ని చూపించకూడదని చెప్పాడు.

"ఆ పత్రం అందరూ చూడదగినదికాదు. పరమరహస్యం. ఏదో పత్రిక అందులోని భాగాలు కొన్ని ప్రకటించినదాని దానిని అసెంబ్లీసభ్యులకుచూపించరాదు. దానిలోనివేనంటూ పత్రికలలోవేసిన భాగాలు సరియైనవని అనను. కావాలంటే చెప్పను."

'ఆపరేషన్ అసైలం' అనే రహస్యపత్రం 1946 లో ప్రజోద్యమాన్ని రక్తసిక్తంలో ముంచెత్తడానికై బ్రిటిష్ మిలిటరీఅధికారులు తయారుచేసుకొన్న ప్లాను. దానిని బయట పెట్టినందుకై కమ్యూనిస్టుపార్టీమీద కాంగ్రెస్ తాత్కాలిక ప్రభుత్వ సభ్యుల అనుమతితో సామ్రాజ్యవాదోద్యోగులు దాడులు చేశారు. 'పీపుల్సుఏజ్' సంపాదకులపై కేసు నడుపుతున్నారు.

Microfilmed from photocopy

ప్రజాశక్తి

1947 ఏప్రియల్ 10 : గురువారం

బెజవాడలో 144 సెం.
జాతీయవారంజరుపరాదని కమ్యూనిస్టులపై నిషేధం

బెజవాడలో జాయింటు మేజిస్ట్రేటు మరల నెం రోజులవరకు 144 సెక్షన్ జారీచేశారు.

అటవీ రక్షణచట్టం అతిక్రమణ
తేలప్రోలు జమీందారు అక్రమం

ఆకిరిపల్లి, ఏప్రియల్ 1

కోదనాపురం, నూజివీడు తాలూకా తేలప్రోలు ఎస్టేటులోనిది. ఈ గ్రామంలో ని అడవి పూర్వంనుంచి అనేక రూపములుగా నరకబడినది. జమీందారు మామిడితోటలు గూడ వేయించుకున్నారు.

రెండువేలల క్రితం వున్న అడవినిగూడ నరకుటకు ప్రారంభించారు. అపుడు రైతు లంతా కలిసి అపుజేశారు. తరువాత అడవిని బినామీ పట్టాగా సృష్టించుటకు చాలా కృషి చేశారు.

ఇపుడు మళ్ళీఅడవిని నరకించుట ప్రారంభించారు. రైతులంతా కలిసి అపుజేసే ...

ఆర్మీలో పనిచేసినవారికి రిజర్వు చేయండి నవి మిగతా 125 ఖాళీలను డిగ్రీలు కలవారికి అనగా బి. ఎ, బి. ఎస్. సి, బి. కామ్ వారుగాని 1937 సంవత్సరమువరకు మద్రాసు కో.ఆపరేటివ్ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణపొందినవారుగాని, 1934 వ సంవత్సరమునకు క్రితం ఇతర సహకార శిక్షణాలయములలో శిక్షణపొందినవారుగాని దరఖాస్తు చేయవచ్చుననిన్నీ అందులో 1937 సంవత్సరము ట్రెయినింగు అయినవారికి ప్రాముఖ్యత యివ్వబడుననీ ఫోర్టుసెంటు జార్జి గెజటులో 11—3—47 న ప్రకటించబడినది.

ఈ ఆర్డరులో దరిమిలా శిక్షణాలయములలో క్రమపద్ధతిని అదనపు విషయములలో తరిఫీదుపొంది సహకారోద్యమంలో ఎక్కువ అనుభవం గడించి పనిచేయుచున్న సూపర్ వైజర్లకు కూడ అవకాశం కల్పించకపోవుట చాలా అన్యాయం.

సహకార శాఖలో ఉద్యోగాలు

బెజవాడ తాలూకా రైతుమహాసభ

శిస్తువసూలు సందర్భంలో మందసా ఎస్టేటు ఘోరకలి
ఎన్ని దఫాలు యిచ్చినా తీరని శిస్తు బాకీలు

సోంపేట, ఏప్రిల్ 3

సోంపేటతాలూకా రైతుసంఘ కార్యదర్శి టి. తరుణదొరిగారి క్రింది ప్రకటన చేస్తున్నారు.

మందసా ఎస్టేటు ఉద్యోగులు రైతులపై చేస్తున్న దౌర్జన్యాలు మితిమీరుతున్నాయి.

చెప్పారు. కాని ఎస్టేటు నౌఖర్లు తుపాకులు చూపి బెదిరించారు. చేపేపలి రైతు శివే కంచం రు. 5 లకు అమ్మి శిస్తుకింద యిచ్చారు. ఎడ్లను వదలిపెట్టారుకాని చెల్లించిన శిస్తుకు రశీదు యివ్వలేదు.

బ్లాక్ మార్కెట్టు ప్రముఖ వర్తకుని అరెస్టు

ప్రొద్దుటూరులో దొంగ వ్యాపారం

స్త్రీలను హింసించుట

కమ్యూనిజాన్ని (ప్రజాపోరాటాలం)- కమ్యూనలిజాన్ని (మతకలహాలను) పటేలు కలగావులగం చేయడానికి కారణం ఏమిటి?

ఈనాందారీ విధానం రద్దుకావాలి
గుంటూరుజిల్లా ఈనాం రైతుల సభలో తీర్మానాలు

పెంటపాడు, ఏప్రిల్ 4

గుంటూరుజిల్లా అగ్రహారం రైతు ప్రతినిధుల సమావేశం సత్తెనపల్లి తాలూకా రెంటపాళ్ళలో ఈ నెల 3వ తేదీన జరిగింది. వివిధ తాలూకాలనుండి అగ్రహారం గ్రామం రైతు ప్రతినిధులు 70 మంది దాకా వచ్చారు. సమావేశానికి మోర్తల అమరారెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ గిరిరాజు వత్యనారాయణగారు (నరసరావుపేట తాలూకా) సమావేశ చర్యలను ప్రారంభిస్తూ అగ్రహారం, ఈనాందారీల రైతుల ఇబ్బందులను వివరించారు.

జిల్లా అగ్రహారం దారి రైతుల కమిటీని ఏర్పాటుచేశారు.

పొన్నూరు దేవస్థానం కౌలుదార్ల ఐక్యత

పొన్నూరు, ఏప్రిల్ 1

పొన్నూరు దేవస్థానంభూములు సుమారు 460 యకరాలను అనాదినుండి సాగుచేస్తున్న రైతులను ఒక్క సంవత్సరం మక్తా డబ్బు ముందు డిపాజిటు కట్టితేనే కవుళ్ళకిస్తానని, ...

పరీక్షా కేంద్రాలమార్పు హానికరం
విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి ప్రకటన

విద్యా విషయంలో అజ్ఞానప్రచారం
వెల్లడైన పరీక్షాపత్రాలనుగురించి

(మా విలేఖరి)

గుంటూరు, ఏప్రిల్ 6

ప్రభుత్వ సర్వహణ కాలంలో అవినీతి, లంచగొండితనం ఎంత ప్రబలంగాఉందో అందరికీ తెలిసిన విషయమే. ఈ అవినీతి, లంచగొండితనాల మూలంగానే, ఈ సంవత్సరం స్కూలుఫైనల్ ప్రశ్నాపత్రాలు బయటపడడం జరిగింది.

కాని ఈ సత్యసత్యాన్ని మరుగు పరుస్తూ, ప్రశ్నాపత్రాలు బయటపడడానికి కమ్యూనిస్టులు కారణమంటూ కొందరు దుష్ప్రచారం ప్రారంభించారు. ...

కడప జిల్లా ప్రాథమికోపాధ్యాయ మహాసభ
కడపలో ఏప్రిల్ 13 న

కొన్ని రాష్ట్రాలనుండి బ్రిటన్ వెళ్ళిపోతుందట
విజయనగరంలో జయప్రకాశ్ ప్రసంగం

విజయనగరం, ఏప్రిల్ 7

భారత సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఇక్కడికి వచ్చినపుడు పెద్ద బహిరంగ సభ జరిగింది. సభకు 8 వేలమంది వచ్చారు. జయప్రకాశ్‌ను విజయనగరం మహారాజా తన కోటలోనికి ఆహ్వానించి సత్కరించారు. సోషలిస్టుపార్టీ నిధికి మహారాజా పదివేలు వరహాలు రూపాయలు విరాళంగా ఇచ్చారు. జయప్రకాశ్ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

నిరక్షరాస్యతా నిర్మూలనకు హాని

కాంపన్ ఎవాల్యుయేషన్ పద్ధతి మానాలి

నందిగామ, ఏప్రిల్ 7

యస్. యస్. కె. వి. ప్రసాద్ కృష్ణాజిల్లా విద్యార్థి సంఘ కార్యదర్శి ఇలా వ్రాస్తున్నారు:

డిటెన్షన్ విధానాన్ని ఎదిరిస్తూ పోరాడి, ఈ సంవత్సరం విద్యార్థులను పంపించుకోగలిగాము. స్కూలు ముందు సంవత్సరం స్కూలుఫైనల్లో డిటెన్షన్ లేకుండా, ఈ సంవత్సరం 5 వ ఫారంలో ఎక్కువమందిని తప్పించటానికి ఎత్తులు వేస్తున్నారు.

ప. గో. జిల్లా ప్రాథమిక ఉపాధ్యాయ మహాసభ
ఏప్రిల్ 13న తాడేపల్లి గూడెంలో

నందిగామ తాలూకా మాజీ సైనిక మహాసభ
అనిగండ్లపాడులో ఏప్రిల్ 12 న

నర్సరావుపేటతాలూకా మాజీ సైనిక సభ
చింతలపూడిలో ఏప్రిల్ 10 న

బందరు తాలూకా యువజన సమావేశం
ఏప్రిల్ 10 న పెడనలో

ట్రాంవే సమ్మె విచ్ఛిన్నానికి బొంబాయి కార్మిక మంత్రి ఏర్పాట్లు

బొంబాయి, ఏప్రిలు 8

బొంబాయి మేయరు అధ్యక్షతక్రింద 8 గురు సభ్యులతో ఎమర్జన్సీ ట్రాన్సుపోర్టు బోర్డును బొంబాయి కార్మికమంత్రి గుల్జారీలాల్‌నందా నిర్మించి, మార్చి 24 నుండి సాగుతూన్న బొంబాయి ఎలక్ట్రికల్ సప్లయి అండ్ ట్రాన్సుపోర్టుకంపెనీ (బెస్టుకంపెనీ) కార్మికులసమ్మెను విచ్ఛిన్నం చేయడానికి పూనుకొన్నారు. ఆబోర్డుసభ్యులలో గుల్జారిలాల్‌నందా ఒకరు. ఈయన హిందూస్థానీ మజ్దూర్ సేవకసంఘ నాయకుడు. ఆసంస్థ పేరుతో పోటీసంఘాల పెట్టి, కార్మిక ఉద్యమాలను విధ్వంసం చేయడానికి ఈయన ప్రయత్నిస్తున్నాడు. (ఈ సంఘం శాఖ ఆంధ్రదేశంలో ఈ మధ్యనే ప్రొఫెసర్ రంగాగారి నాయకత్వాన ఏర్పడి, కార్మికోద్యమాన్ని చీల్చడానికి తల యెత్తింది)

ఈ బోర్డువారు కంపెనీయొక్క, ట్రాన్సుపోర్టు సర్వీసు కంపెనీలయొక్క బస్సులను తీసుకొని వలంటీర్లసాయంతో నడుపుతారట ప్రైవేటు కంపెనీల డ్రైవర్లను, మెకానిక్కులను ఉపయోగిస్తారట.

ఇంత కష్టపడి గుల్జారీలాల్ నందా భారతీయ కార్మికుల పొట్టకొట్టి మేనమామలు కొన్నది ఇంగ్లీషు పెట్టుబడిదారులనే అనే సంగతి పాఠకులు మరవరాదు.

యార్, టి. వి. కల్యాణ సుందర మొదలియార్‌గార్లు మద్రాసు ప్రధానిని కలుసుకొన్నారు. వారికి ప్రధాని ఈదిగువ షరతులు తెలిపారు:

(1) సమ్మె ముందుగా విరమించవలెను.

2. కార్మికుల కోరికలను కోర్టు ఆఫ్ ఎంక్వయిరీవారు విచారిస్తారు. అక్కడ కార్మికుల ప్రతినిధి మాట్లాడవచ్చును.

3. ఆటుతర్వాతనే కార్మిక నాయకుడు ఆంథోనీ పిళ్లెను విడుదల చేస్తాం.

కార్మికులతో ఆలోచించి సమాధానం చెప్తామని కార్మికనాయకులు చెప్పారు.

జమీందారీ బిల్లు ఏరూపంలో వుండాలి

శ్రీ కళావారికి ధర్మసందేహం కలుగుతోందా?

మద్రాసు, ఏప్రిల్ 8

మద్రాసు రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ఒక పత్రికా ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్రంలో భూమి వసతి సంస్కరణను గురించి రెండురకాల బిల్లులు ఆలోచనలో వున్నవనీ, ఏప్రియల్ 20 వ తేదీన జరగబోయే కాంగ్రెస్ అసెంబ్లీపార్టీలో ఆ రెండు బిల్లులనూ చర్చకుపెట్టి ఏదో ఒకటి వెంటనే తీసుకు వస్తామనీ చెప్పారు.

అందులో ఒకబిల్లు జమీందారీ విధానాన్ని వెంటనే పూర్తిగా రద్దుచేసేది, రాష్ట్ర మంతటా వృద్ధిక్రమానుగతమైన పన్నులపద్ధతి ప్రవేశపెట్టుటకు విధానం నిర్ణయిస్తుందట. రెండో దాని ప్రకారం జమీందారీల నిర్వహణను ప్రభుత్వమే తీసుకొని, జమీందార్లకు తగినంత ఆదాయం ముట్టచెప్పి, వెంటనే వ్యవసాయదారుల స్థితి బాగుపరచేటందుకు ప్రయత్నాలు జరగాలని వుందట.

వారంరోజుల క్రితం కళావెంకట్రావుగారు భూమిసిస్తు సంస్కరణ వెంటనే జరుపుతామని ప్రకటించడము ప్రకారం, తెన్నేటి విశ్వనాధంగార్లు ఆది అసెంబ్లీపార్టీ నిర్ణయాలకు వ్యతిరేకమంటూ ఉపన్యాసాలు, వ్రాయలు కురిపించడం రాష్ట్రప్రజానీకం మరచిపోయి వుండరు.

భూమిసిస్తు సంస్కరణ వెంటనే జరగాలి

ఆంధ్రరాష్ట్ర కిసాన్‌కాంగ్రెస్ సభలో తీర్మానం

పలాసా, ఏప్రిల్ 8

నేడు పలాసాలో గౌతు లచ్చన్నగారి అధ్యక్షతక్రింద ఆంధ్రరాష్ట్ర కిసాన్‌కాంగ్రెస్ సర్వసభ్యసమావేశం జరిగింది. రాష్ట్రంలో భూమిసిస్తు పద్ధతులను సంస్కరించడానికి మద్రాసుప్రభుత్వం ఆలస్యం చేయడంవల్ల రైతులు ఎన్నో కష్టాలుపాలవుతున్నారనీ, వెంటనే భూమిసిస్తు సంస్కరణ చట్టం ప్రవేశపెట్టాలనీ సభలో తీర్మానించారు.

రాబోయేసంవత్సరానికి గౌరవాటి వెంకటసుబ్బయ్యగారిని రాష్ట్ర కిసాన్ కాంగ్రెసుకు అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

అడ్జుడికేటరును బహిష్కరించారు

బొంబాయి ట్రాంవేకార్మికులు విచారణకు రాలేదు

బొంబాయి, ఏప్రిల్ 7

ఎలక్ట్రిక్ కంపెనీ యజమానులకూ, కార్మికులకూ వచ్చిన తగాయిదాను పరిష్కరించడానికై బొంబాయి ప్రభుత్వం నియమించిన విచారణకర్త నేడు విచారణ ప్రారంభించడంతో కంపెనీ యజమానులు వచ్చారు. కార్మికుల తరఫున ఎవ్వరూరాలేదు. ఏప్రిల్ 23 నాటికే కార్మికులు తమ కోరికలను తెలపాలని అడ్జుడికేటరు కార్మికులకు నోటీసు ఇచ్చారు.

బొంబాయి ఎలక్ట్రిక్‌సప్లయి కంపెనీ కార్మికులు చిరకాలం తమ కోరికలను సమ్మెతో నిమిత్తంలేకుండా సాధించాలని ప్రయత్నించి విఫలమై 15 రోజులక్రితం సమ్మె ప్రారంభించారు. తెల్లయజమానుల దురంతాలకు విరుద్ధంగా కార్మికులు నడుపుతూన్న న్యాయమైన పోరాటాన్ని పరిష్కరించటానికి బదులు యజమానులకు కాలవ్యవధి కలిగించేందుకై బొంబాయి మంత్రివర్గం అడ్జుడికేటరును వేసింది. అడ్జుడికేటరు నియామకం తర్వాత సమ్మెచేస్తే చట్ట విరుద్ధముగా భావించబడాలని 1937 లోనే కాంగ్రెస్ మంత్రివర్గం బిల్లుచేసి వుంచింది. కాని కార్మికులు ప్రభుత్వ విచారణకర్త నియామకాన్ని నిరసించి సమ్మె ప్రారంభించారు. నిన్న సమ్మె సాగించడం విషయమై బ్యాలెట్ తీసుకొనగా 5186 మంది సమ్మెకు అంగీకారం తెలిపారు. 28 మంది సమ్మెను విరమింపదామన్నారు.

సమ్మెను భగ్నంచేయడానికై బొంబాయి కార్మికమంత్రి గుల్జారీలాల్ నందా నగరంలోని కొన్నిసంస్థలతో ఆలోచించి ట్రాములు నడిపించేటందుకు మార్గాలు వెతుకుతున్నారు.

కార్మికులు లొంగిపోతే కలగచేసుకుంటారు

బకింగ్‌హాం మిల్లుసమ్మె మద్రాసు ప్రధాని షరతులు

మద్రాస్, ఏప్రిల్ 8

బకింగ్‌హాం కర్నాటిక్ మిల్లు కార్మికుల సమ్మెవిషయంలో ప్రభుత్వం కలగజేసుకొని సామరస్య మార్గం చూడాలని మద్రాసు కార్మికనాయకులు వి. చక్కరయ్య చెటి

500 బ్రిటిష్ విమానాలు టర్కీకి సప్లై

లండన్, ఏప్రియల్ 8

టర్కీ ప్రభుత్వానికి బ్రిటన్ 500 యుద్ధ విమానాలను సప్లయి చేయడానికి అంగీకరించిందని 'డైలీ గ్రాఫిక్' అనే పత్రిక బయలుపెట్టింది. ఈ విమానాలను బ్రిటిష్ వైమానికులే టర్కీకి చేర్చుతున్నారనికూడా తెలిసింది. టర్కీకిమరిం తసహాయంగురించి ట్రూమన్ చేసిన నిర్ణయానికి ఈ సప్లయికి సంబంధం వుందని తెలిసింది.

మధ్యబర్మాలో భారతీయ సైన్యాలు

దుండగాలుచేయడం అబద్ధమట

రంగూన్, ఏప్రిల్ 8

మధ్యబర్మాలో యూరపియన్ ధాన్యపు వర్తకుల ధాన్యసేకరణను వ్యతిరేకించిన బర్మాప్రజలకు బందిపోటులని పేరుపెట్టి, వారిని అణచివేసేటందుకు 12 వ సైన్యదళం (భారతీయసైన్యం) ఉపయోగింపబడుతూంది. ఈ సైన్యాలు బర్మాప్రజలపై హద్దులేని అత్యాచారాలు చేస్తున్నాయనీ, స్త్రీలను చెరబడుతున్నారనీ, గ్రామాలు తగులబెడుతున్నారనీ బర్మాపత్రికలు గగ్గోలుచేస్తున్నాయి.

సైనికులు అటువంటిపనులు చేయడం లేదని, అది కిట్టక ఘట్టించిన మాటయని సైన్యాధికారులు ప్రకటించారు.

ఆయుధ విసర్జనను ఆలస్యం చేయకూడదు

బ్రిటన్ అమెరికాలను ఖండిస్తూ గ్రోమికో వాదన

న్యూయార్కు, ఏప్రిల్ 7

ఆయుధ విసర్జననుగురించి సత్వర చర్య తీసుకోవలసిందని లోగడ మిత్రరాజ్యసమితి మహాసభ భద్రతాసంఘాన్ని ఆదేశించింది. అటమ్ ఆయుధాలను నిషేధించి, ఆయుధ విసర్జనకు తగు నిబంధనలను తయారుచేయవలసిందని ఇటీవల భద్రతాసంఘంలో సోవియటు ప్రతినిధి ప్రతిపాదించాడు.

కాని, ఆంగ్లో - అమెరికన్ కూటమి ఇందుకు ప్రతిబంధకాలు కలిగిస్తూంది. పరమాణుశక్తి, ఆయుధ విసర్జన విషయంలో వీటోసూత్రం లేకుండాచేయాలని వీరి ఉద్దేశం. దీనికి సమిష్టి భద్రత అని పేరు పెట్టారు. ఈ పేరుతో, ప్రస్తుతం మిత్రరాజ్యసమితిలో తమకున్న సంఖ్యాబలంతో, అంతా తమ సామ్రాజ్య విస్తరణ వ్యూహాలకు అనుకూలంగా చేసుకోవాలని వీరి కుట్ర.

సోవియటు ఈ పన్నాగాలను ప్రతిఘటిస్తూంది. పరమాణుశక్తికంట్రోలు, ఆయుధ విసర్జనలాంటి అతి ప్రధాన విషయాల్లో అగ్రరాజ్యాల మధ్య ఏకగ్రీవ నిర్ణయాలు కుదరడం అవసరం. కాబట్టి, వీటో సూత్రం ఉండాలని సోవియటు వాదన. ఈ సమస్యపై భద్రతాసంఘం ఒక ఉపసంఘాన్ని నియమించింది.

ఈ సంఘంలో ఈవేళ చర్చసాగింది బ్రిటన్, అమెరికాలు తమ వాదనను తిరిగి ఏకరువుపెట్టారు. ఆయుధ విసర్జనకు బ్రిటన్ అమెరికాలు కోరుతున్నట్లు, వీటో సూత్రాన్ని రద్దుచేయాలన్న షరతు పెట్టాలని మిత్రరాజ్య సమితి మహాసభ తీర్మానంలో ఎక్కడా లేదని సోవియటు ప్రతినిధి గ్రోమికో వాదించాడు. "వైగా, ఏలాంటి షరతులు పెట్టకుండా మిత్రరాజ్యాలన్నీ వెంటనే తమ ఆయుధబలాలను పరిమితం చేసుకోవాలని ఆ తీర్మానం ఖచ్చితంగా ఆదేశించింది. అలా చేయడం అంతర్జాతీయ భద్రతను, సుస్థిర శాంతిపట్ల ప్రజలవిశ్వాసాన్ని పెంపొందించగలదు.

కాలయాపనకు మార్గం

"పరమాణుశక్తిని మిలిటరీ విషయాలకు ఉపయోగించడాన్ని పూర్తిగా నిషేధిస్తూ వెంటనే ఒక ఒడంబడిక తయారుచేయాలి అలాంటిది జరగనిదే, పరమాణుశక్తిపై అంతర్జాతీయ కంట్రోలు అసాధ్యంకావచ్చు అమెరికావారు సూచిస్తున్నట్లు, ఈకంట్రోలు విషయం తేలేవరకు ఆయుధ విసర్జన సమస్యను వాయిదా వేయడం మంచిదికాదు.

"మిత్రరాజ్య సమితిక్రింద ఒక బలమైన అంతర్జాతీయ సైన్యం తయారయ్యే వరకు ఆయుధ విసర్జనను వాయిదా వేయాలని బ్రిటిష్ ప్రతినిధి వాదిస్తున్నాడు. ఆ సూచనను నేను ఖండిస్తున్నాను. మిత్రరాజ్య సమితి నిర్ణయాలపట్ల అసలకి విశ్వాసం లేదన్న విషయాన్నే ఈ సూచన బయటపెడుతూంది. ఈ సూచనను అంగీకరిస్తే, ప్రపంచ శాంతికి అత్యవసరమైన ఆయుధ విసర్జనకు ఎంతో కాలయాపన తప్పదు.

"ఆయుధ విసర్జన నిర్ణయాన్ని వెంటనే ఆచరణలో పెట్టాలి. ఈ విషయంలో అలక్ష్యం చేయడం, మిత్రరాజ్య సమితి అధికారంపట్ల ప్రపంచ ప్రజలకు అపనమ్మకాలు కలిగిస్తుంది. అలాంటి అలక్ష్యంవల్ల కలిగే దుష్ఫలితాలకు ఈ సమితి బాధ్యత వహించవలసివస్తుంది," అని హెచ్చరిస్తూ గ్రోమికో ముగించాడు.

ఆస్ట్రేలియా ప్రతినిధి బ్రిటన్-అమెరికాలకు తాళంవేశాడు.

తరువాత చర్చ బుధవారంనాటికి వాయిదా పడింది.

గ్రీసు, టర్కీలను బలపరచకపోతే ఆటం యుద్ధం తప్పదట

కమ్యూనిస్టు ఉద్యమాలను ఉక్కిరిబిక్కిరి చేయాలట

అమెరికా శాసనసభలో వాండెన్బర్గు

వాషింగ్టన్, ఏప్రియల్ 8

గ్రీకు, టర్కీ ప్రభుత్వాలకు సహాయం చేయాలి అన్న ట్రూమన్ నిర్ణయంపై అమెరికా శాసనసభలో ఈవేళ చర్చ ప్రారంభమయింది. రిపబ్లికన్‌పార్టీ విదేశ వ్యవహార నిపుణుడూ, చర్చిల్ మిత్రుడూ అయిన వాండెన్బర్గు చర్చ ప్రారంభించాడు.

"తూర్పుదేశాల కమ్యూనిజానికి పడమటి దేశాల ప్రజాతంత్రానికీ మధ్య మొదటినుండీ వస్తున్న తగాదాయే ఈబిల్లుకు కారణం. కమ్యూనిస్టు దురాక్రమణను ప్రచారాన్ని ప్రతిఘటించడమే దీని ఉద్దేశం. ఈ కమ్యూనిస్టు దురాక్రమణకూ, ప్రచారానికీ ఇరుగు పొరుగు దేశాలు తనపై ఎప్పుడైనా దండెత్తుతాయేమో అన్న రష్యా భయమే కారణమని ప్రచారం జరుగుతూంది," అని వాండెన్బర్గు, తమ దురాక్రమణ విధానాలకు బాధ్యతను సోవియటుపైనా, కమ్యూనిస్టు ఉద్యమంపైనా రుద్దజూచాడు.

"రష్యాకు అలాంటిభయం నిజంగా ఉంటే దానిని పూర్తిగ తొలగించుకోడానికి సంప్రతింపులు జరపవచ్చుకదా.

కమ్యూనిస్టు రాజ్యాలతో అమెరికాను చుట్టుముట్టడానికి ప్రయత్నించ కూడదనీ, లోపలినుండి, బయటనుండి మాపై సాగుతున్న కమ్యూనిస్టు దాడిని అరికట్టాలనీ, అట్లాంటిక్ ప్రదానికనూ, మిత్రరాజ్య ప్రణాళికనూ కూడ తప్పకుండా పాటించాలని సోవియటును అడగడానికి అమెరికాకు హక్కు ఉంది" అని వాండెన్బర్గు అన్నాడు. వివిధ దేశాలలోని స్వతంత్ర కమ్యూనిస్టు ఉద్యమాలకు బలం సోవియటుచే అనే దురభిప్రాయాన్ని కలిగించడానికి ప్రయత్నించాడు. కమ్యూనిజాన్ని సాకుచూపి, దురాక్రమణ విధానాన్ననుసరించడంలో వాటి పద్ధతులను జ్ఞప్తికి తెచ్చాడు.

ట్రూమన్ నిర్ణయాన్ని ఆమోదించాలంటూ ఇలా అన్నాడు:

"సకాలంలో ఇలాంటి చర్యలు తీసుకోకపోతే, ముందుముందు ఆటం ఆయుధాలతో యుద్ధం తప్పదు. ఈనాడు గోటితో పొయ్యే దానిని ఉపేక్షిస్తే, తరువాత గొడ్డళ్ళు అవసరమవుతాయు" ని బెదిరించాడు.

ట్రూమన్ నిర్ణయం మిత్రరాజ్యసమితిని త్రోసి రాజనడం కాదని బుకాయిస్తూ, "దానికి చెందని బాధ్యతలను దానిమీద పెడితే, ఆసంస్థ నాశనమవుతుంది" న్నాడు.

ప్రజాతంత్ర వ్యవస్థకు డిగాల్ ప్రమాద కారకుడు

ఫ్రెంచి సోషలిస్టుపార్టీ హెచ్చరిక

పారిస్, ఏప్రిల్ 8

ఫ్రెంచి రాజ్యాంగంపై డిగాల్ ప్రారంభించిన దాడిని గురించి ఆలోచించడానికి సోషలిస్టుపార్టీ కార్యవర్గం ఈవేళ సమావేశమయింది. "ప్రజాతంత్ర వాదులందరూ జాగ్రత్తపడాలి" అని హెచ్చరిస్తూ సమావేశానంతరం ఒక ప్రకటన చేశారు. "ఫ్రాన్సులో ప్రజాతంత్ర పరిపాలన అంతమొందించడమే డిగాల్ ఉద్దేశం. ఈ ఉద్దేశాన్ని నెరవేర్చుకోడానికి అతను బలమైన ప్రచారక యంత్రంతో బయలుదేరాడు" అని ఈ ప్రకటన హెచ్చరించింది.

డిగాల్ కొత్త పార్టీ

తన నియంతృత్వాన్ని స్థాపించడంకోసం డిగాల్, అతని ప్రోత్సాహకులూకలిసి 'ప్రజా ఉద్యమం' అనే పేరుతో ఒక కొత్తసంస్థను స్థాపించారు. ఈ సంస్థ గోముఖవ్యాఘ్రమని అందరూ గుర్తించారు.

ఫ్రెంచిసామ్రాజ్యం చెక్కుచెదరకూడదట

నిన్నటి తన ఉపన్యాసంలో డిగాల్, పరిశ్రమలను ప్రభుత్వపరంచేయడం మొదలైన ప్రజాతంత్ర సంస్కరణలను ఖండించాడు. ప్రస్తుత ఆర్థిక క్లిష్టపరిస్థితులకు ఈ సంస్కరణలే కారణమని సూచించాడు. "ఆర్థిక భద్రత ఏర్పడాలంటే పరిశ్రమలు మొదలైన వాటిలో ప్రభుత్వజోక్యం తగ్గాలి. సమాజంలో ఆయా అంతస్తుల్లో ఉన్నవారిని పడగొట్టడం తగదు" అని అన్నాడు.

ఫ్రెంచి వలస దేశాలన్నీ ఫ్రెంచి సామ్రాజ్యాధికారం కిందనే ఉండేలా చేయడం అత్యవసరమన్నాడు.

"పాతకాలంలో, ఒకే నాగరికతగల బలమయిన దేశాలు కొన్ని వుండేవి. అవి ప్రపంచంలో ఒడిదుడుకులు లేకుండా కాపాడేవి. ఇప్పుడా పరిస్థితులు మారిపోయాయి. ఈనాడు బలమయిన దేశాలు అమెరికా, రష్యాలే. ఇవి విభిన్న సిద్ధాంతాలననుసరిస్తున్నాయి. రెండూ తమతమ దృక్పథాలననుసరించి, తమ పలుకుబడిని విస్తరించుకో జూస్తున్నాయి. దీనికితోడు ఆటం ఆయుధాలు బయలుదేరాయి.

"ఈ పరిస్థితుల్లో మన స్వాతంత్ర్యాన్ని కాపాడటం అత్యవసరం. ప్రపంచ భద్రతను కాపాడగల పరిస్థితులను యూరపులో కల్పించడానికి ఫ్రాన్సు కృషిచేయాలి. తేవాలి, తేవాలి" అని అన్నాడు. యూరప్‌లో ఏర్పడిన ప్రజారాజ్యాలకూ, సోవియటుకూ వ్యతిరేకంగా సామ్రాజ్యవాద కూటమిని నిర్మించడంలో ఫ్రాన్సు పాల్గొనాలి. అనే దురాశయంతో డిగాల్ ఈ ముసుగు తొడిగాడు.

గాంధీజీతో నెహ్రూ - పటేల్

ఢిల్లీ, ఏప్రియల్ 8

ఆవాళ సాయంకాలం ప్రార్థనానంతరం గాంధీజీని నెహ్రూ, పటేల్‌గార్లు కలుసుకొని మూడుగంటలసేపు చర్చించారు.

గాంధీజీతో పంజాబులోని మత, రాజకీయ పరిస్థితులను చర్చించడానికి, డాక్టర్ భార్గవ, రాజాగజన్‌ఫర్ అలీ ... సర్దార్, లాలా..., చౌదరి లహరి సింగ్‌గార్లు ఢిల్లీ వెళ్ళారు. పుంగుర్ గాంవ్ జిల్లాలో మతకలహాలు జరిగిన ప్రదేశాలను కూడా వీరు సందర్శించుతారు.

Edited, Printed & Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Mogalrajapuram, Bezwada.

END OF ISSUE